# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 29 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


## సీఎం అయిన రెండో రోజే కేసీఆర్ గుండె పగిలింది..

### కెసిఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్..

ప్రజా గొంతుక డెస్క్ నేపథ్యంలో కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తాను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు కేసీఆర్ బాధ్యత వహించాలని, రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది కేసీఆర్ ని ఆయన మండిపడ్డారు. ఆయన స్పీచ్ అంతా అక్కసుతో నిండి ఉందని విమర్శించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులను చిన్నపిల్లలుగా పేర్కొన్న వ్యాఖ్యలు కూడా కేసీఆర్ తీరుని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు.కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.



## ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై సీఎం రేవంత్ అసహనం వ్యక్తం చేసారు. ఎంతచెప్పినా కొందరు ఎమ్మెల్యేలు తీరు మార్చుకోవడంలేదని... ప్రజల్లోకి వెళ్లడంలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. నియోజకవర్గాల్లో కాకుండా హైదరాబాద్ లో తిరిగేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు... ఇలాగైతే నడవదని అన్నారు. ఇకపై అయినా నియోజకవర్గంలోనే ఎక్కువ సమయం గడపాలని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలను ఆదేశించారు. సీఎల్పీ సమావేశాల్లోనూ అందరికీ ఇదే చెబుతున్నామని అన్నారు.ప్రజలకు ప్రభుత్వ పనితీరు గురించి తెలియజేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందంటే చేసి తీరుతుంది అనే పేరు ప్రజల్లో రావాలన్నారు.అధికారంలోకి వచ్చాక ఇంతకాలం ఎలా ముందుకు వెళ్లాలి అన్న ప్లానింగ్ కే సరిపోయింది.... ఇకపై దూకుడుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ అన్నారు. పథకాల అమలుపై ఫోకస్ పెడతామన్నారు. అర్హులకు ప్రతి పథకం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.



## కేసీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షుడు సవాల్!

ప్రజా గొంతుక డెస్క్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు...

## పర్యాటకులను కాపాడలేకపోయాం

ప్రజా గొంతుక డెస్క్ జమ్మూకశ్మీర్‌ను సందర్శించేందుకు వచ్చిన పర్యాటకులను కాపాడుకోవడంలో తాను విఫలమయ్యానని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అద్బుల్లా ఆవేదనవ్యక్తంచేశారు.పర్యాటకులను అతిథులుగా సంబోధించిన ఆయన, చనిపోయిన వారి కుటుంబాలకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా అర్థం కావడం లేదన్నారు.జమ్మూకశ్మీర్‌పర్యటనకురావాల్సిందిగాపర్యాటకులనుతానేఆహ్వానించాననిగుర్తుచేసుకున్నారు.పర్యాటకులను సురక్షితంగా తిరిగే పంపాల్సిన బాధ్యత కూడా తమదేనని చెబుతూ ఆ పని చేయడంలో తాము విఫలమయ్యామని వ్యాఖ్యానించారు. గతంలో ఉగ్రదాడులు ఎన్నో జరిగినప్పటికీ గత 21 ఏళ్లలో పహల్గాం లాంటి ఉగ్రదాడి జరగడం మాత్రం ఇదే తొలిసారి అని అన్నారు.





## అంగన్వాడీల ఆహారంలో మార్పులు

ప్రజా గొంతుక డెస్క్ అంగన్వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరి చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా అంగన్వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు చేర్పులు చేస్తామని చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్వాడీ వాహనాలను ఏర్పాటు చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం సరఫరా చేస్తున్నామన్నారు. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా ఆ ఇండ్లను అంగన్వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలన్నారు.




## 16 పాక్ యూట్యూబ్ ఛానెల్స్ నిషేధం

ప్రజా గొంతుక డెస్క్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్పై కఠినంగా వ్యవహరిస్తున్న భారత ప్రభుత్వం.. తాజాగా ఆ దేశానికి చెందిన పలు యూట్యూబ్ ఛానెల్స్ను ఇండియాలో నిషేధించింది.డాన్, సామా టీవీ, ఏఆర్వై న్యూస్, జియో న్యూస్, రాజీ నామా, జీఎన్ఎన్, ఇర్షాద్ భట్టి వంటి పలు ప్రముఖ మీడియా సంస్థలు సహా పాకిస్థాన్కు చెందిన మొత్తం 16 యూట్యూబ్ ఛానళ్లనుప్రభుత్వంనిషేధించింది.భారతదేశానికి వ్యతిరేకంగా మతపరమైన- సున్నితమైన కంటెంట్, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయన్న ఆరోపణలతో హోం మంత్రిత్వ శాఖ సిఫార్సు మేరకు వీటిని నిషేధించినట్లు విశ్వసనీయ వర్గాలు సోమవారం తెలిపాయి.

## లోకాయుక్త జస్టిస్ ప్రమాణస్వీకారం

ప్రజా గొంతుక డెస్క్ లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్ కుమార్ సోమవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లోకాయుక్త, ఉపలోకాయుక్తలతో ప్రమాణస్వీకారం చేయించారు.రాజ్ భవన్‌లో జరిగిన తెలంగాణ లోకాయుక్త, ఉప లోకాయుక్త ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారంగా భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందని..

జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):



సోమవారం వడ్డేపల్లి మండలంలోని ఒక ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని ప్రవేశపె ట్టిందని తెలిపారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు వంటి భూదార్ కార్డు ఇవ్వనుందని, దీనివల్ల భూములకు సంబంధించిన అన్ని రికార్డులు సులభంగా పొందగలుగుతారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ భూముల రెగ్యులరై జేషన్, సాదా బైనామాల సమస్య లు,సరిహద్దు వివాదాలు, మ్యూ టేషన్, రిజిస్ట్రేషన్ వంటి అంశాలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుం దని అన్నారు.రైతుల సర్వే సమస్యలను పరిష్కరించేందుకు లైసెన్సడ్ సర్వేయర్లను నియమిం చనుందని, దీనిద్వారా భూములకు సంబంధించిన వివాదాలను సర్వే చేసి, మ్యాపులతో పట్టా పాస్ పుస్తకంలో చేర్చుకోవడానికి అవకాశముందని తెలిపారు. రిజిస్ట్రేషన్,గిఫ్ట్ డీడ్, పార్టిషన్, మ్యుటేషన్,ల్యాండ్ ఎక్స్చేంజ్, వారసత్వం వంటి చిన్న సమస్యలు తహసీల్దార్ స్థాయిలో పూర్తవు తాయని తెలిపారు. ఓ.ఆర్.సి, ఇనామ్, అసైన్మెంట్, సీలింగ్ ల్యాండ్,లోక్ అదాలత్ తదితర భూ సమస్యలు ఆర్డీఓ స్థాయిలో పరిష్కరించబడతాయనితెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సిఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్,ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిల లోఅప్పీల్చేసేఅవకాశంఅందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడానికి, వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని, నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందించేందుకు చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు భూ భారతి చట్టం ద్వారా లభించే అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం పలువురు రైతులు అడిగిన సందేహాలను, అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, తహసిల్దార్ వీరభద్రప్ప, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, వడ్డేపల్లి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజప్ప, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణను మోసగించిన కుటుంబ పాలకుడు కేసీఆర్!"

"గులాబీ గులాముల జల్సాకు ప్రజలు చతికిలపడ్డారు!""14 నెలల ఫామ్ హౌస్ పాలన తర్వాత బహిరంగ సభ%ా% ప్రజల తీర్పు అట్టర్ ఫ్లాప్!""వేరే ఎవరో కాదు.. ఎమ్మెల్యే శంకర్ చేతనే కేసీఆర్ మోసాల చిట్టా బహిరంగం!"షాద్‌నగర్ నుంచి కెసిఆర్ ఫ్యామిలీపై మండి పడ్డ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన కేసీఆర్ కుటుంబం ఇప్పుడు తమ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నదని షాద్‌నగర్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమాన్ని వాడుకున్న కెసిఆర్ తన కొడుకు కేటీఆర్, కూతురు కవిత, అల్లుడు హరీశ్ రావులకు రాజకీయ వారసత్వాన్ని కట్టబెట్టేందుకు ప్రజలను మోసం చేస్తున్నాడు" అని విమర్శించారు.కెసిఆర్ కుటుంబాన్ని గురించి ఆయన తీవ్ర విమర్శలు చేశారు:కెసిఆర్ ముసలి నక్క.కేటీఆర్ డ్రగ్స్ రాజా.కవిత లిక్కర్ రాణి.హరీశ్ రావు అగ్గిపెట్టె మచ్చ"ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి వరంగల్‌లో 25వ రజతోత్సవ సభ పెట్టిన కేసీఆర్‌కు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు. సభ పూర్తిగా ఫ్లాప్ అయిందని తేలిపోయింది" అని అన్నారు.100 హామీల మోసాల చిట్టా విడుదలతన పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన 100 హామీలలో ఒక్కటిని కూడా నెరవేర్చని కేసీఆర్ ఇప్పుడు ప్రజల ముందుకు ఎలా వస్తారని ప్రశ్నించిన శంకర్, "దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం" వంటి హామీలు నెరవేరనివని వివరించారు."మొదట బడ్జెట్ మిగులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు ప్రజల డబ్బుతో ఫ్యామిలీ జల్సాలు చేసుకుంటోంది" అని మండిపడ్డారు."గులాబీ గులాములు" గుట్టు రట్టుసభలో పాల్గొన్న గులాబీ గులాములు బస్సుల్లోనే మందు సేవించి మజా చేశారు. ఇది సోషల్ మీడియాలో స్పష్టంగా బయటపడింది" అని ఎద్దేవా చేశారు. కవిత లిక్కర్ రాణిగా, కేసీఆర్ మందుబాబుగా వ్యవహరించడమే ఈ పరిస్థితికికారణమని,దుయ్యబట్టారు."జాతిపిత ఎవరు?""తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి, జయశంకర్ వంటి గొప్పవాళ్లు ఉన్నా, ఫామ్ హౌస్‌కి పరిమితమైన కేసీఆర్‌ను జాతిపితగా కొలిచే గులాబీ గులాములు సిగ్గుపడాలి" అని ఎమ్మెల్యే శంకర్,వ్యాఖ్యానించారు."మతిమరచిన కేసీఆర్%ా%""వరంగల్ సభలో కెసిఆర్ స్పష్టంగా ప్రసంగించలేక తడబడిపోయారు. తన ప్రసంగం పార్టీకే నచ్చకపోవడంతోనే సభలో హుల్లడ్ జరిగింది" అని ఎద్దేవా చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినా ప్రజల మద్దతు రాలేదని, సభ అట్టర్ ఫ్లాప్ అయిందని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బాలరాజ్ గౌడ్, చంద్రశేఖర్, ఇబ్రహీం, రఘునాయక్, శ్రీనునాయక్, అగ్గనూర్ బస్వన్, జాంగారి రవి, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# షష్టిపూర్తి కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తొండల గోపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వతంత్ర సమరయోధులు కీర్తిశేషులు పారుపల్లి రాధా కృష్ణమూర్తి తులశమ్మ దంపతుల కుమార్తె పారుపల్లి సుజాత మెడికల్ సూపర్వైజర్ గా పనిచేసే రిటైర్మెంట్ మరియు షష్టిపూర్తి జరుపుకుంటున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి ఖమ్మం గోపాలపురం జి ఆర్ ఆర్ కళ్యాణ మండపం నందు హాజరై వెంకటేశ్వరరావు సుజాత దంపతులను శాలువ తో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ రిటైర్డ్ టీచర్ పారుపల్లి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో కోట డేవిడ్ భూక్యా రాంబాబు కర్నాటి శ్రీనివాసరావు

# అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

– మామిడి తోటను, వరి ధాన్యము ,కల్లాలను పరిశీలించిన ఎమ్మెల్యే,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):





నిన్న సాయంకాలం గద్వాల నియోజకవర్గంలో అకాల వర్షం కారణంగా మామిడి తోటలు, వరి వడ్లు, వివిధ గ్రామాలలో మూగ జీవాలు పిడుగుల కు మరణించడం జరిగింది. గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరగడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యటించి రైతుల యొక్క మామిడి తోటకు వెళ్లి తోట లో పరిశీలించడం జరిగింది.అదేవిధంగా వరి కల్లాలను వానకు తడిసిన వరి ధాన్యము ను ఎమ్మెల్యే పరిశీలించారు .అనంతర ధరూర్ మండల కేంద్రము వరి ధాన్యము కొనుగోలు సెంటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించి ధాన్య మును పరిశీలించడం జరిగింది. అదేవిధంగా కొనుగోలు కేంద్రం దగ్గర రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరిగింది. గన్ని బ్యాగుల సమస్యలతో రైతుల ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు అలాంటి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూఅకాల వర్షం కారణంగా గద్వాల నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రైతులు వరి ధాన్యమును వర్షానికి తడి పోవడం జరిగింది. సంవత్సరం నుండి వేసిన మామిడి తోటలు కూడా మామిడి కాయలు రాలిపోవడం తో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది దాదాపుగా 25 లక్షల వరకు రైతులకు నష్టం రావడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీఎం గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు వెంటనే అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని. ఏ గ్రామాలలో రైతులు నష్టపోయిన సంబంధిత అధికారులతో పూర్తి నివేదికను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టప రిహారం చెల్లిం చాలని విజ్ఞప్తి చేయడం జరుగు తుంది. ఎన్నో ఏళ్లుగా రైతులు మామిడి తోటలు పండించడం జరుగుతుంది. సరిగ్గా మామిడి తోట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంట మొత్తం నాశనం కావడం జరిగింది కావున ప్రభుత్వం మామిడి తోట రైతులను కూడా ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని కోరారు. అదే విధంగా గద్వాల నియోజకవర్గం ఉరుములు మెరుపులు అకాల వర్షం కారణంగా పలు గ్రామాలలో మూగ జీవాలు, ఆవులు బర్రెలు, ఎద్దులు మేకలు గొర్రెలు కూడా మరణించడం జరిగింది. కావున ప్రభుత్వం వాటికి కూడా ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరారు.ఎవరు కూడా అధర్య పడకుండా ఆందోళన చెందవద్దండి ప్రభుత్వం తరఫున నష్టపోయిన వారికి నష్టపరిహారం వచ్చే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ప్రతి ఒక్క రైతును ఆదుకుం టానని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, శేఖర్ రెడ్డి, రాజేష్,చంద్రశేఖర్, డి.వై రామన్న, శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, గోపి , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పగటి కలలు మానుకో

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
భువనగిరి.ఏప్రిల్ 28 .ప్రజా గొంతుక ప్రతినిధి



వరంగల్లో నిర్వహించిన సభలో కెసిఆర్ పగటి కలలు కంటున్నాడని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఉద్యమ నాయకుడిని అని చెప్పుకుంటున్న కేసీఆర్ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఎక్కడ పంపావు అని ప్రశ్నించారు రాష్ట్ర సాధనలో బలిదానాలు త్యాగాలు లేనిదే నీవు ఒక్కడివే రాష్ట్రాన్ని సాధించావా చెప్పాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. కనీసం సభలో కూడా ఉద్యమకారుల పూసే ఎత్తని నీకు రాష్ట్రము గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు అమరుల ఉద్యమకారుల ఉసిరి తగిలి పోయావని ఆయన అన్నారు నేను ఇప్పటికీ టిఆర్ఎస్ కార్యకర్త నని అన్నారు. ఉద్యమకారులను పట్టించుకోనందునే తాను తటస్థంగా ఉన్నానని ఆయన అన్నారు. ఉద్యమకారుల గురించి ప్రకటన చేస్తే నాలాంటి నికార్సైన ఉద్యమకారులు మళ్లీ పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీవు నీ పార్టీ పగటి .కలలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# అయిజ గురుకుల పాఠశాల కోసం మరోసారి కదలిన...

అయిజ అఖిలపక్షం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజమండల కేంద్రంలో అయిజ అఖిలపక్ష కమిటీ తరఫున గత కొన్ని సంవత్సరాల క్రితం గురుకుల విద్యాలయం అయిజ మండల కేంద్రానికి మంజూరి అయింది. దాన్ని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించారు. కానీ ఇక్కడ సరైన వసతులు లేదని నేపథంతో ఇక్కడి నుండి ఎర్రబెల్లి చౌరస్తాలో మార్చారు. అక్కడ కూడా అరకొర వసతులతో ప్రైవేట్ బిల్డింగ్లో చాలీచాలని స్థలంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు అయిజలో పెద్ద బిల్డింగ్ గురుకుల విద్యాలయం కోసం ఇస్తామని కలెక్టర్ వద్ద గురుకుల అధికారుల వద్ద మీ వద్ద ప్రతిపా దించిన విషయం తమరికి తెలిసిందే. ఈ విషయమై ఎస్వీఎం బిల్డింగ్ యజమానితో, ఇటు అధికారులతో అటు ప్రజాప్రతిని ధులు చొరవ తీసుకొని ఎంపీ గారైన మల్లు రవి తో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంచార్జి గౌరవనీయులు సంపత్ కుమార్ , ఎమ్మెల్యే విజయుడు , ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తో, స్థానిక ప్రజాప్రతినిధులు గురుకుల విద్యాలయాన్ని అయిజకు మార్చమని ప్రతిపాదించారు. కావున ఈ రకమైన చర్యలను వేగవంతం చేయడానికి మీరు బాధ్యతతో ఇక్కడి ప్రజల కోరికను మన్నించి ఈ విద్యా సంవత్సరం లోగా అయిజకు రప్పించుటకు చర్యలు చేపడతారని ఆశిస్తున్నాం.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు చాకలి ఆంజనేయులు, నాగరదొడ్డి వెంకట రాములు, పీజీకే వెంకటేశ్వరరావు, దండోరా ఆంజనే యు లు, ఎస్పి హనుమంతు, మెడికల్ తిరుమల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, గోపాలకృష్ణ, లక్ష్మణ గౌడ్, బలిగెర యేసురాజు, తూముకుంట కిష్టన్న, విజయ్, వీరారెడ్డి, తదితరు లు పాల్గొన్నారు.




# ప్రజావాణికి 25 ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డిఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డీవో తో పాటుఏవో నరేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పరిశీలన జరుపుతూ, సమస్య లను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకుసూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలఅధికారులుపాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించిన చదువుల తల్లి

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం) కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన హిమబిందు నిరుపేద కుటుంబంలో జన్మించినా, తన అద్భుతమైన ప్రతిభతో అందరికీ ఆదర్శంగా నిలిచింది. గత సంవత్సరం పదవ తరగతిలో 8.2 జీపీఏ సాధించిన ఈమె, ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ గురుకుల సంస్థలో ఇంటర్మీడియట్ ఎంపీసీలో ఉచిత సీటు సంపాదించింది. ఇటీవల విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 470కి 458 మార్కులు (97%) సాధించి తన సత్తా చాటింది. హిమబిందు తండ్రి సుతారి మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, హిమబిందు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. ఆమె పట్టుదల, కృషికి ఫలితంగానే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. ఈ నేపథ్యంలో, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ ప్రభుదయాల్, ఎంఈఓ కలిసి హిమబిందును ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హిమబిందుకు నూతన వస్త్రాలు, రాత పుస్తకాలు, నగదు పురస్కారాన్ని అందజేశారు. అంతేకాకుండా, కుమార్తెను ఇంత బాగా చదివించినందుకు హిమబిందు తల్లికి సైతం చీరను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభుదయాల్ మాట్లాడుతూ, "బీదరికం చదువుకు అడ్డంకి కాదని హిమబిందు నిరూపించింది. నిజానికి, చదువు పేదరికాన్ని తరిమికొడుతుంది, విజేతగా నిలబెడుతుంది. చదువు ఒక్కటే మన తలరాతను మార్చి, ఉన్నతమైన భవిష్యత్తును నిర్దేశిస్తుంది. కాబట్టి విద్యార్థులందరూ చదువుపైనే దృష్టి సారించాలి" అని సూచించారు. హిమబిందు సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పేదరికం ఉన్నా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె నిరూపించిందని కొనియాడారు. హిమబిందు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఘటన చదువుకు పేదరికం అడ్డుకాదని మరోసారి నిరూపించింది.

# కర్రిగుట్టలో కొనసాగుతున్న వైమానిక బాంబుదాడులు ఎన్కౌంటర్లు వెంటనే ఆపాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆపరేషన్ కగార్ నిలుపుదల చేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరుతూ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు లో ఉన్న కర్రిగుట్టలో గత ఏడు రోజుల నుండి 25 వేల మంది కూడిన భద్రత దళాలు పోలీసులు కలిసి కొనసాగుస్తున్న దారుణ మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నాం కర్రిగుట్టలో నక్సలైట్లు ఉన్నారని తెలిసి భద్రత దళాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నారు ఇది దారుణమైన విషయం,ఆయుధాలు కలిగి ఉన్నంత మాత్రాన ఎన్కౌంటర్ హత్యలుచేస్తామంటే కుదరదని అందుకు భారత రాజ్యాంగం కూడా అందుకు ఒప్పుకోదని ఆ రాజ్యాంగం పరంగా శిక్షించాల్సి ఉంటుందని అన్నారు గత వారం రోజుల నుండి కర్రిగుట్టల చుట్టూ ఉన్న గ్రామాలు ప్రజలు పనులు లేక ఇబ్బందులు పడుతూ నిర్బంధ నీడలో కాలం గడుపుతున్నారు సుమారు అయిదారు గ్రామాల నుండి భద్రత దళాలు చాలామందినీ పట్టుకొని పోయినట్టు తెలుస్తుంది వారందరినీ వెంటనే విడుదల చేయాలని వారిపై ఏమన్నా కేసులు ఉంటే చట్టపరంగా కోర్టులో హాజరు పరచాలని కోరుతున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలపై సాగిస్తున్న దాడులు మరియు ముఖ్యంగా దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై సాగిస్తున్న యుద్ధాన్ని నిలుపుదల చేయాలని ప్రజలు జీవించే హక్కును కాపాడాలని మావోయిస్టు శాంతి చర్చలు జరిపి హింసను నివారించాలని కోరుతున్నాం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారికి ఆప్రాంతంలో అపారంగా ఉన్న ఖనిజ సంపదను కట్ట పెట్టేందుకే ఈ దారుణ మారణకాండకు దిగుతున్నారు తప్ప మరొకటి కాదని ఇప్పటికే మైనింగ్ కంపెనీలతో పదుల సంఖ్యలోఎం ఓ యు లు కుదిరించుకున్నారని ఆయన అన్నారు కర్రిగుట్టలో మొహరించి ఉన్న భద్రత దళాలను వెంటనే వెనకకు రప్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామారావు వెంకటేశ్వర్లు జానకమ్మ సైదమ్మ గోవిందరావు శ్రీనివాసరావు లక్ష్మయ్య నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రపతి భవన్ లో పద్మ అవార్డుల ప్రదానం...

ప్రజా గొంతుక డెస్క్ ఏప్రిల్ 28

రాష్ట్రపతి భవన్లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఈ అవార్డుల కార్యక్రమం నేడు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు జరుగుతుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డు గ్రహీతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులకు ఎంపికయిన వారు రాష్ట్రపతి భవన్ కు చేరుకోనున్నారు. అయితే నేడు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా పాల్గొననున్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దు...

కాంగ్రెస్ నాయకుడు ఈడిగోనిపల్లి కృష్ణ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల వల్ల రైతుల పంటలు నెలకొరిగిన, పంట నష్టం జరిగిన రైతులు, పిడుగుపాటుకు నష్టపో యిన వారు(ప్రాణ నష్టం, పెంపుడు జీవాలు, ఆస్తి నష్టం) తమ పరిధి లో ని వ్యవసాయ అధికారులు, విపత్తు నిర్వహణ అధికారులు (రెవిన్యూ) రేపు మీ గ్రామాలలో పర్యటనకు వస్తారు వారికీ మీకు జరిగిన నష్టాలను నమోదు చేయించుకోగలరు. తగిన నష్టాన్ని ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారాన్ని ఇప్పించే విదంగా కృషి చేస్తానని ఈడిగోనిపల్లి కాంగ్రెస్ నాయకుడు కృష్ణ రైతులకు తెలి యజేశారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లొ సురేష్ రాధిక పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన సురేష్ రాధిక గార్లకి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారుమధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# గ్రామాల్లో...బ్యాంక్ సేవా కేంద్రాల సేవలు కరువు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక ):



ఖాతాదారుల సౌకర్యార్థం బ్యాంకు వారు మారుమూల గ్రామాల్లో కూడా బ్యాంక్ సేవలను అందించడానికి బ్యాంక్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంక్ సేవల్లో ప్రధానంగా.. డిపాజిట్లను అంగీకరించడం, డబ్బు ఇవ్వడం, లావాదేవీలను సులభతరం చేయడం, పొదుపు ఖాతాలు, రుణాలు, క్రెడిట్ కార్డుల వంటి వివిధ ఆర్థిక ఉత్పత్తులను అందించడం వంటివి ఉంటాయి. అదేవిధంగా ఆర్థిక కార్యకలాపాలను ప్రారంభించడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ కీలక పాత్ర పోషిస్తుంది.

మండల కేంద్రమైన రాజోలిలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజోలు శాఖ వారి పరిధిలో సుమారు 5 బ్యాంక్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త రాజోలి , రాజోలి ,తూర్పు గార్లపాడు, పడమటి గార్లపాడు, బుడమర్సు గ్రామాలలో ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందించాల్సి ఉంది. కానీ...బ్యాంకు సేవా కేంద్రాల నిర్వహకులు ఎవరు కూడా బ్యాం కు వారు నిర్దేశించిన ప్రాంతానికి వెళ్లకుండా, ఖాతాదారులకు బ్యాంక్ సేవలు అందించడం లేదని ఆయా గ్రామాల ఖాతాదారులు " ప్రజా దర్బార్ "జర్నలిస్టుతో వాపోయారు. బ్యాంకు వారు నిర్దేశించిన గ్రామాల కు వెళ్లకుండా, అక్కడున్న ఖాతా దారులకు సేవలు అందించకుండా ప్రధాన బ్యాంక్ కు అతి సమీపంలో బ్యాంకు వారి అనుమతులు లేకుం డా, బిసి పాయింట్లు ఏర్పాటు చేసుకొని ,బ్యాంకు సిబ్బంది తోసత్సంబంధాలు కలిగి ,చదువు లేని అమాయక ఖాతాదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని..బ్యాంకులో ఖాతా ప్రారం భించా లన్న... 100 రూపాయల నుండి 300 రూపాయల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. అదేవి ధంగా చదువు లేని అమాయక ఖాతాదారుల అవసరాలనుఆసరాగాచేసుకుని ...వయోవృద్ధులకుప్రభుత్వం నెలనెలా అందజేసే పింఛన్డబ్బులనుఆన్లైన్లోతీసుకోవాలన్న...వెయ్యికి పది రూపాయల నుండి 20 రూపాయలవరకుకమిషన్తీసుకుంటూన్నారని...రెండు రూపాయలు విలువ చేసే ఫామ్ ను ?20 లకు విక్రయిస్తూ...బ్యాంకు మేనేజర్ కు వచ్చే నెల జీతం కంటే మూడు రెట్లు అధికంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు ఖాతాదారుల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బ్యాంకు సేవా కేంద్రాల నిర్వహకులు ఆయా గ్రామాలకు వెళ్లకుండా ఖాతాదారులకు బ్యాంకు సేవలు అందించరో వారిని గుర్తించి, వెంటనే వారిని తొలగించి వారి స్థానంలో వేరే చురుకైన నమ్మకస్తులైన వారిని నియమించాలని ఖాతాదారులు బ్యాంకు మేనేజర్ ని కోరడం జరిగింది. ఈ విషయమై ..యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజోలి శాఖ మేనేజర్ తో వివరణ కోరగా..ఏ గ్రామంలో అయితే బ్యాంకు సేవా కేంద్రం నిర్వాహకులు ఖాతాదారులకు సేవలు అందించడం లేదో..ఆ గ్రామస్తులు వ్రాతపూర్వకంగా మాకు ఫిర్యాదు చేయాలని, వారి గూర్చి విచారణ నిర్వహించి అనంతరం వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని రాజోలి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అన్నారు.

# రెండు లక్షల మంది భక్తులకు తలంబ్రాలు పంపిణికి శ్రీకారం

ప్రజా గొంతుక గజ్వేల్



భద్రాచల దేవస్థానం వారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థను స్థాపించి చేస్తున్న సేవను గుర్తించి రామకోటి రామరాజుకు 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందించగా గజ్వేల్ చేరుకున్న శుభ సందర్భంగా అద్దాల మందిరం వద్ద తలంబ్రాలను రాశిగా పోసి సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికి ప్యాకెట్లను సిద్ధం చేసినరామకోటి రామరాజు దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల మంది భక్తులకు తలంబ్రాలను అందించడానికి ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. భద్రాచల కళ్యాణానికి 250కిలోల గోటి తలంబ్రాలు గ్రామ, గ్రామాన భక్తితో వడ్లను ఓలిచి అందించారన్నారు. వారందరికీ రామయ్య కళ్యాణ తలంబ్రాలు అందిస్తామని తెలిపారు. గత 26సంవత్సరాలనుండి నేను చేస్తున్న సేవను గుర్తించి భద్రాచల నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చి మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం జీవితంలో మర్చిపోలేనన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్ చేసినందుకు ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు

-వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సీనియర్ నాయకుడు మంద సతీష్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద సతీష్ మాట్లాడుతూ....తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ...తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ...తెలంగాణను సాధించిన పార్టీ%ా%పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ%ా%ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో,తెలంగాణే జెండాగా%-%తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్. అధికార కాంగ్రెస్ పార్టీ అధికార యంత్రాంగం సభ దగ్గరకు రానీయకుండా చాలా వరకు బిఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన అడ్డంకులను ఎదుర్కొని సక్సెస్ కు పునాది వేశారు. వరంగల్ తూర్పు నుండి భారీ ఎత్తున కార్యకర్తలను తరలించిన తెలంగాణ వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,ప్రజలకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్ చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు.

# 20 మే 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):






ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను బందు చేయాలని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి కి సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ ఏఐసిటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ....కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎంతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం కొనసాగిస్తుంది. కోడ్స్ అమలు జరుగుతే కార్మిక హక్కులకు భంగం కలుగుతూ కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు పోరాటాలు చేసే హక్కులను నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. ఉద్యోగ భద్రత ఉపాధి అవకాశాలను ఈ ఎస్ ఐ పి ఎఫ్ పనిగంటలు కోల్పోతారు అని కార్మిక సంఘ నాయకులు అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నందున కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వరంగల్ జిల్లాలో జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు యాకయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా ఏఐసిటియు జిల్లా నాయకులు కంది రవి ఏఐటీయూసీ నాయకులు మార్కెట్ కార్యదర్శి దామర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ పాఠశాల రూబీ జాబిలి వేడుకలు

పాఠశాల తరగతి గదుల్లోనే భారత దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది విశ్రాంత ఐ.పీ.ఎస్.వి.వి లక్ష్మీనారాయణ,సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్ లో గల ఒయాసిస్ పాఠశాలలో 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాత్రి ఒయాసిస్ రూబీ జూబిలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలకు అతిథులుగా విచ్చేసిన రిటైర్ట్ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ....తరగతి గదిలో విద్యార్థుల భారత భవిష్యత్తు ఆధారపడుతుందని పాఠశాలలు ప్రయోగశాలలుగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు సమయం సంస్కారం విలువలు తల్లిదండ్రులు నేర్పించాలని తెలిపారు. అమ్మానాన్నలు గురువుల ప్రోత్సాహంతో నరేంద్రుడు వివేకనందునిగా గొప్ప పేరు సంపాదించుకున్నాడని వివరించారు. విద్యారంగంలో వినూత్న మార్పులకు ఉపాధ్యాయులే నవ్య విద్యా సేద్యాన్ని చేయించి విద్యార్థులకు ఆధునిక అభ్యసన అధ్యయన విధానాలను నేర్పుతూ ఒయాసిస్ పాఠశాల ఎదగడం అభినందనీయమని తెలిపారు. అతిథులుగా విచ్చేసిన ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత కె.చంద్రబోస్ మాట్లాడుతూ వరంగల్ నేల గాలి,నీరు,సంస్కృతి వాతావరణంలో పుట్టడం గర్వపడుతున్నానని తెలిపారు. వరంగల్ పోరాట పటిమ కలిగిన చల్లగరిగ గ్రామంలో పుట్టి 870 సినిమాలకు 3800 పాటలు వ్రాయడం జరిగిందనీ. సాహిత్యంపై పట్టుదల సాధన విషయాలను వివరించారు. 95 భారత చిత్రానికి అస్కార్ అవార్డు రావడం అందరి కృషిని తెలిపారు. సృజనాత్మకత విలువల తూకంలో అధ్యయన మార్గాలను వేసి అర్థవంత అభ్యాసం చేసి సమగ్ర పాఠ్యరూపకల్పనతో సంస్కరణ ప్రణాళిక సరళిలో విద్యార్థులను నవ డిజిటల్ యుగమునకు విద్యార్థులను సిద్ధం చేయడం హర్షణీయమని తెలిపారు. వేడుకలకు అధ్యక్షత వహించిన ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డా.జె.యస్.పరంజ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థినిన ప్రయోజకునిగా ప్రగతి బాటలో నడిపించుటకు విపత్కర పరిస్థితుల్లో వినూత్నంగా ఆలోచన చేసి ఒయాసిస్ విద్యా క్షేత్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన నాయకులను,పూర్వ ఉపాధ్యాయులను తదితరులను సన్మానించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింపజేశాయి. ముఖ్యంగా రూబీ జూబిలీ రూపకల్పన నృత్యం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి పూర్వ విద్యార్థులు,ఇతర రాష్ట్రాల నుండి విద్యావేత్తలు,వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు,పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా ప్రచార కార్యదర్శి గా సామలలక్ష్మినారాయణ నియామకం

ఉత్తర్వులు జారిజేసిన రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య

ప్రజా గొంతుక/మల్యాల



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం, జిల్లాలో జరిగిన సమావేశంలో జగిత్యాల జిల్లా ప్రచార కార్యదర్శి గా మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సామల లక్ష్మి నారాయణ కు నియామక పత్రం అందించిన జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్. ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి గా నియామకమైన సామల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని, తనకు ఈ పదవి రావడానికి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,అధికార ప్రతినిధి కోలా రాజేశం గౌడ్, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి,మ్యాన మధు,బీర్పూర్ మండల అధ్యక్షులు చిర్నెని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగాధరి పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు బస్టాండ్ దగ్గర "మరుగుదొడ్ల" చుట్టూ ప్రక్కల భూమి కబ్జాపై అనుమానాలు...

విచారణ జరిపించాలని జగిత్యాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎండి అఖిమ్ కు వినతి పత్రం

-జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్...ప్రజా గొంతుక /మల్యాల



మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామ పరిధిలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి చెందిన "సులభ్ కాంప్లెక్స్" పరిధిలోని భూమి కబ్జాకు గురైందన్న అనుమానాలు తెరపైకి వచ్చాయి. సర్వే నంబర్ 380/బీ గల ఈ భూమి ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం కేటాయించబడినదిగా గుర్తించబడింది. అయితే, కొంతమంది వ్యక్తులు ఈ భూమిని తమ వ్యక్తిగత ఆస్తిగా ప్రకటించి అక్రమంగా ఆక్రమిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. భూమిపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కబ్జా జరిగిందని తెలితే ఆ భూమి ని ఆలయ అభివృద్ధి కోసం కేటాయించాలంటూ సోమవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎండి అఖిమ్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్థులు, భక్తులు ఈ భూమి ఆలయానికి సంబంధించినదని, ఇది ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఉపయోగపడే ప్రదేశమని స్పష్టం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కోలా రాజేశం గౌడ్, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన మధు, బీర్పూర్ మండల అధ్యక్షులు చిర్నెని శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గందరి పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తురుగంటి అంజయ్య మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం తుడుం సురేష్ మాదిగ నాన్నతుడుం వెంకటేశ్వర్లు దిశ దిన కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంజయ్య మాదిగ మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యం ఎస్ పి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు మాదిగ తోళ్ళ వెంకన్న మాదిగ గాజుల కృష్ణారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్‌హ్యూమన్‌రైట్స్‌జోగులాంబగద్వాల జిల్లా.

నూతన కార్యవర్గం ఎన్నిక, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):



ఎన్ హెచ్ ఆర్ సి ( నేషనల్ హ్యూమన్ రైట్స్) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ గా సయ్యద్ పాష,జిల్లా వైస్ ప్రెసిడెంట్ అరబ్ రహీం జాబ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కల్లుబండి అబ్దుల్లా లను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య గారు ఏకగ్రీవంగా నియమించడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి భాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కార్య వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయపరమైన రక్షణ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఘనంగా 26వ వివాహ వార్షికోత్సవం....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు దామ లక్ష్మీనారాయణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇటువంటి వివాహ వేడుకలు ముందు ముందు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి / తిమ్మప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అదంపతులకు ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు మనసారా కోరారు.

# 100హామీలమోసాల చిట్ట కెసిఆర్

గులాబీ గులాముల జల్సాలకు ప్రజలు చతికిలపడ్డారు.బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్
కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని వాడుకున్న కెసిఆర్ తన కొడుకు కేటీఆర్,కూతురు కవిత,అల్లుడు హరీశ్ రావులకు రాజకీయ వారసత్వాన్ని కట్టబెట్టేందుకు ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందినదని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.కవిత లిక్కర్ రాణి,హరీశ్ రావు అగ్గిపెట్టె మచ్చ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి వరంగల్‌లో 25వ రజతోత్సవ సభ పెట్టిన కేసీఆర్‌కు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. కెసిఆర్ కు మాటలు రాక సభ పూర్తిగా ఫ్లాప్ అయిందని తేలిపోయిందని అన్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని పేర్కొన్నారు.100 హామీల మోసాల చిట్ట కెసిఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన 100 హామీలలో ఒక్కటిని కూడా నెరవేర్చలేని కేసీఆర్ ఇప్పుడు ప్రజల ముందుకు ఎలా వస్తారని ప్రశ్నించినారు.ఎన్నికల హామీలలో దళిత ముఖ్యమంత్రి,మూడెకరాల భూమి,నిరుద్యోగ భృతి,ఇంటికో ఉద్యోగం"వంటి దొంగ హామీలు ఇచ్చి నెరవేర్చలేరని వివరించారు.మొదట బడ్జెట్ మిగులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు ప్రజల డబ్బుతో ఫ్యామిలీ జల్సాలు చేసుకుంటోందిని మండిపడ్డారు.గులాబీ గులాముల గుట్టు రట్టు సభలో పాల్గొన్న గులాబీ గులాములు బస్సుల్లోనే మందు సేవించి మజా చేశారని,ఇది సోషల్ మీడియాలో స్పష్టంగా బయటపడిందని ఎద్దేవా చేశారు. కవిత లిక్కర్ రాణిగా,కేసీఆర్ మందుబాబుగా వ్యవహరించడమే ఈ పరిస్థితికికారణమని,దుయ్యబట్టారు.జాతిపిత ఎవరు?తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి,జయశంకర్ వంటి గొప్పవాళ్లు ఉన్నా,ఈ ఫామ్ హౌస్‌కి పరిమితమైన కేసీఆర్‌ను జాతిపితగా కొలిచే గులాబీ గులాములు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.మతిమరచిన కేసీఆర్ వరంగల్ సభలో ప్రజలకు గత పదేళ్ల పరిపాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వారి ముందు కెసిఆర్ స్పష్టంగా ప్రసంగించలేక తడబడిపోయారని హెద్దెవా చేశారు.తన ప్రసంగం పార్టీకే నచ్చకపోవడంతోనే సభలో హుల్లడ్ జరిగిందని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినా ప్రజల మద్దతు రాలేదని,సభ అట్టర్ ఫ్లాప్ అయిందని స్పష్టం చేశారు.

# కెసిఆర్‌మాటలకు“గురిగింజ”గుర్తొస్తుంది

– పదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనటం హాస్యాస్పదం.
టీపీసీసీ సోషల్ మీడియా పరిగి అసెంబ్లీ కోఆర్డినేటర్ భాస్కర్ కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో టీపీసీసీ సోషల్ మీడియా పరిగి అసెంబ్లీ కోఆర్డినేటర్ భాస్కర్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. పదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో శాఖలను ఇష్టానుసారంగా వాడుకొని తెలంగాణ వనరులను కొల్లగొట్టిన కేసీఆర్ వరంగల్ సభలో నీతి వాక్యాలు వల్లించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని హెద్దెవా చేశారు.కమిషన్లకు బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ..కమిషన్ కాలేశ్వరం,కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ,ఇవన్నీ గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఈ పాపాల ఫలితమే గత ఎన్నికల ఫలితం అని కెసిఆర్ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం అన్న పదాన్ని అపహాస్యం చేసింది సాక్షాత్తు గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలన.గ్రామం నుంచి నగరం వరకు పోలీసు శాఖను ఇష్టానుసారంగా వాడుకొని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత కెసిఆర్ దేనని పేర్కొన్నారు.గ్రామాలలో సర్పంచులతో పనులు చేయించి ఏడాదిన్నర బిల్లులు చెల్లించకుండా అనేకమంది సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైంది ఎవరన్నది తెలంగాణ ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు.స్వయానా గత కేసిఆర్ పాలనలోనే ఓ సర్పంచ్ బిల్లుల కోసం ఆత్మహత్య చేసుకుంటూ మాట్లాడిన మాటలే రుజువులని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా తాకట్టు పెట్టి తెలంగాణ సొంత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి,వందల ఎకరాల భూస్వాములకు,గుట్టలకు, పుట్టలకు చెరువులకు వ్యవసాయయేతర భూములకు ఇటుక బట్టీల భూములకు రోడ్లకు రైతుబంధు పేరుతో అప్పనంగా ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి తెలంగాణను దివాలా తీయించిన ఘనత కేవలం కేసిఆర్ దేనని అన్నది ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు.మిగులు బడ్జెట్ తో ఇచ్చిన రాష్ట్రాన్ని 9 ఏళ్లలో అప్పుల రాష్ట్రంగా మార్చి తెలంగాణ ప్రజానీకంపై అన్ని రకాల చార్జీలు పెంచి వారి జీవనాన్ని అస్తవ్యస్తం చేసిన ఘనత కూడా గత బిఆర్ఎస్ పాలనలోనే జరిగిందని అన్నారు.వాక్ స్వాతంత్రపు హక్కును కూడా ప్రజలు కోల్పోయేలా చేసిన మీ నిరంకుశ పాలనను తెలంగాణ ప్రజానీకం ఎప్పటికీ మరువది కేసీఆర్.కెసిఆర్ కుటుంబ పాలన, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు భరించలేకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని గుర్తు చేసుకొని మసులుకో అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబాలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా నిజమైన అర్హులకే పథకాలు చేరవేస్తున్న ప్రజా పాలనకు వస్తున్న ప్రజా ఆదరణ చూడలేకే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన అక్కసును ఎలుకతుర్తి సభలో వెలగక్కారని అన్నారు.అమరుల త్యాగాలను తుంగలో తొక్కి,జయశంకర్ ను పక్కకు నెట్టి,గద్దర్ అన్నను అవమానించి,పదేళ్లపాటు తెలంగాణ ప్రజానీకాన్ని అన్ని విధాల అణచివేసిన మీ కుతంత్రపు పాలనను ప్రజలు ఎన్నటికీ క్షమించరు కేసీఆర్ ఇక జీవితంలో గుర్తుంచుకో అని అన్నారు.

# నాటి గద్వాల సబ్ కలెక్టర్ నేటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



1994 95 లో గద్వాల సబ్ కలెక్టర్, ఉమ్మడి మహబూబ్నగర్ జాయింట్ కలెక్టర్ గా పని చేసిన రామకృష్ణారావు నేడు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా మే 1నుండి బాధ్యతలు చేపడతారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా గొంతుక):

# పల్లెల్లో జోరుగా బెల్ట్ దందాలు.

ప్రమాదాలకు గురవుతున్న యువత. శివంపేట.ప్రజా గొంతులో న్యూస్,ఏప్రిల్ 28:




మెదక్ జిల్లా. శివంపేట మండలం కేంద్రంలోని పలు గ్రామాలలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు అనేకంగా వెలిశాయి. ఉదయం 5 నుండి రాత్రి 11 వరకు ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతుంది. చోద్యం చూస్తున్న అధికారులు యువత మద్యానికి బానిసై, వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా మద్యానికి బానిసై గ్రామాలలో చెడు దారి పడుతున్న యువత ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాప్ లో నిర్వహించే నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామాల ప్రజలు, కొన్నిచోట్ల రోడ్డుకు పక్కనే బెల్ షాపులు నిర్వహించడం గమనార్హం, పల్లెల్లో జోరుగా నడుస్తున్న బెల్ట్ షాపులను తనిఖీ చేసి వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకోవాలని కోరుచున్న వివిధ గ్రామాల ప్రజలు కోరుచుకుంటున్నారు.

# మండల కేంద్రానికి ఎమ్మెల్యే రాక

భూభారతి చట్టంపై అవగాహన సదస్సు.కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడానికి వస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,జేసీ.లింగ్య నాయక్,ఆర్డిఓ,ఉదయం 10 గంటలకు వస్తున్నారని సూచించారు.కాబట్టి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరినారు.

# డ్రైనేజీ నిర్మాణంలో అక్రమాలు

అంబులెన్స్ వెళ్లడానికి కూడా చోటు లేదు!
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( రామవరం) కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 7వ నెంబర్ వార్డులోని బస్తీలో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీల నిర్మాణం అనేక అవకతవకలకు నిలయంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ జరుగుతున్న పనులు నాణ్యత లేకుండా ఉండటమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు వెళ్లడానికి కూడా వీలు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణంపై మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్న ఉపయోగం లేకుండా పోయిందని బస్తీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఏడో నెంబర్ బజార్లో సుమారు ఐదు అడుగుల వెడల్పు మరియు 50 అడుగుల పొడవు ఉన్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని కొందరు అక్రమదారులు ఆక్రమించుకున్నారు. దీని గురించి మున్సిపాలిటీ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆక్రమణదారులను తొలగించకుండా, వారికి వత్తాసు పలుకుతున్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చినా లేదా ఏదైనా ప్రమాదం జరిగినా అంబులెన్స్ లోపలికి రాలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుకు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతుండటంతో ఉన్న కొద్దిపాటి దారి కూడా మూసుకుపోతోంది.మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అక్రమణలను తొలగించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, ప్రజల సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అక్రమదారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు వెళ్లడానికి వీలుగా డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# ఆళ్లపల్లి లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి.డిఎస్పీ చంద్రభానుఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూస్రాయి గోత్తి కోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన ఆళ్లపల్లి పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూస్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్.సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను రక్షించుకోవాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్
ప్రజా గొంతుక ఏప్రిల్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక వర్గనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు.కార్మిక హక్కులు,చట్టాలను రక్షణ కు కార్మిక వర్గన్ని పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్పొరేట్,బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,ఎస్కే మాస్తాన్,తేజవత్ క్రాంతి,ఇర్ప నాగమణి,కీసరి సుజాత,నాగమణి,మంగమ్మ జయ,బోర్రా సుజాత మరియు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది - భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 28 ఏప్రిల్ 2025.



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు , చెన్నారావుపేట మండల పరిధిలోని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ.వో గోపాల్ రెడ్డి తో కలిసికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని , రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ,ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని పొందవచ్చు అన్నారు . ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్ రెడ్డి,మండల నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన అచ్చంపేట ఆర్టీసి కండక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మానవత్వానికి మరోసారి గొప్ప ఉదాహరణగా నిలిచారు.తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కండక్టర్ వెంకటేశ్వర్లు.ఈనెల 26న హైదరాబాద్ నుండి అచ్చంపేట వెళ్ళే ఆర్టీసీ బస్సులో ఒక ప్రయాణికుడు దాదాపు రూ.13 లక్షల విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు మరియు కొంత నగదును కోల్పోయాడు. వాటిని గమనించిన అచ్చంపేట డిపోకి చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకుంటూ ఆ ఆభరణాలను తిరిగి ప్రయాణికుడికి అప్పగించారు.వెంకటేశ్వర్లుని ఈ సద్వృత్తిని ప్రశంసిస్తూ, హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిపో మేనేజర్ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.గౌని నాగేశ్వర రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల కొత్తగూడెం ఆపరేషన్ కగార్ ఆపివేయాలని,కర్రెగుట్ట మోహరించిన కేంద్ర సైనిక బలగాలని రౌండ్ టేబుల్ సమావేశం.పాల్గొని ప్రసంగించిన అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులుఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ఆపేయాలని, కర్ర గుట్టను చుట్టుముట్టిన కేంద్ర సైనిక బలగాలు వెనక్కి రావాలని మావోయిస్టు పార్టీతో చర్చలు కొనసాగించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని రాజకీయ పార్టీలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది.ఈ సమావేశం కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర రావు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు,కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు,సిపిఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కామ్రేడ్.సలివిడి శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్.లిక్కి బాలరాజు,టీజేఎస్ రాష్ట్ర నాయకులు మల్లె రామనాథ%శీ%, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్,ఐలు జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్,ఆల్ ఇండియా ట్రైబల్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వర్ రావు, బీసీ సంఘం నాయకులు సైదుబాబు,ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తుపాకుల నాగేశ్వర్ రావు తదితరులు ప్రసంగిస్తూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చకా మావోయిస్టు పార్టీని ఆపరేషన్ కగార్ పేరుతో అంతం చేస్తామని మార్చి 2026 నాటికల్లా నక్సల్స్ లేకుండా చేస్తామని ప్రకటిస్తూ ఆదివాసి ప్రాంతాలలో ఆదివాసి ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ నూతన అటవి సంరక్షణ నియమాలు పేరుతో కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకి ఆదివాసీల ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తా ఉంది.ఆదివాసి ప్రాంతాల్లో 89 రకాల ఖనిజ సంపద ఉన్నదని వాటిని స్వాధీనపరచుకోవడం కోసందాడులు,అత్యాచారాలు,ఎన్కౌంటర్లు కొనసాగిస్తా ఉంది.280 కిలోమీటర్ల వైశాల్యం కలిగిన కర్రెగుట్టను టార్గెట్ గా చేసుకుని 25 లక్షల సైన్యం జల్లెడ పడుతుందని వారు అన్నారు.తక్షణమే కర్రెగుట్ట కు పోయిన సైన్యం వెనకకు రావాలని,శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టుల తోటి కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగించాలని ప్రజాస్వామికంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు జె.సీతారామయ్య,వై గోపాలరావు,పృధ్వి,మోత్కూరి మల్లికార్జునరావు,మంజుల, ఎట్టి ప్రశాంత్,అలీముద్దీన్,ప్రణయ్,కిరణ్, బుచ్చయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ సక్సెస్ ( గులాబీ పండుగ ).



చెన్నారావుపేట మండలంలోని నలుమూలల గ్రామాల నుంచి తరలివచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన,ప్రజలకు మండల నాయకులకు.మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు,సొసైటీ చైర్మన్లు,వైస్ చైర్మన్,సొసైటీ డైరెక్టర్లు ఉద్యమకారులకు,మాజీ వార్డు మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల యూత్ నాయకులు,గ్రామ యూత్ నాయకులు,గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలుముఖ్య నాయకులకు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ సందర్భంగా మండల బాధ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా ఈ భారీ సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన పార్టీ నేతలు,కార్యకర్తలు,నాయకులకు ప్రజాప్రతినిధులకు,ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు.

ఇట్లు
మండల బాధ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత

మనిషికి ఆధార్ కార్డు లాగానే భూమికి భూధార్ ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటు
మంత్రి పొంగులేటి ప్రజా గొంతుక ఏప్రిల్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వారావుపేట:శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు నూతన రెవెన్యూ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఆర్డీవో డి మధు,జిల్లా మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు.ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు భూభారతి కార్యక్రమంపై అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ.అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన రెవెన్యూ చట్టంలోని అంశాలపై వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి పలు శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రైతులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండలం రావినూతల స్టేషన్ లోసోమవారం రోజున ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారి ఆదేశాల మేరకు బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ చేతులమీదుగా గతంలో తెలుగుదేశం పార్టీ క్రియశీల సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వం కార్డులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో క్రియశీల సభ్యత్వాలతో బోనకల్ మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని, బోనకల్ మండలంలో రావినూతల గ్రామం 243 సభ్యత్వలతో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్డును జాగ్రత్తగా భద్రపరచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైనేని రవికుమార్, తెలుగు యువత నాయకులు తూటిపల్లి శ్రీనివాసరావు, తాటి వీరభద్రం, ఆలేటి చంద్రయ్య, సావిత్రి, గుడిసె రాములు లింగమ్మ, పర్సనబోయిన వీరన్న నాగమణి, తాటి సైదులు, జిడుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తూము సుశీలమ్మకు ఘన నివాళి

సుశీలమ్మ మృతి కుటుంబానికే కాకుండా గ్రామానికి తీరని లోటు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ
ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన అమరజీవి తూము ప్రకాష్ రావు సతీమణి సిపిఐ నాయకురాలు రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సోమవారం పరమపదించారు. ఆమె భౌతికయాన్ని బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశీల మృతి కుటుంబానికి కాకుండా గ్రామానికి కూడా తీరని లోటు ఆయన బాధపడ్డారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొల్లిబోయిన కొండలరావు మరియు ఆ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు సాయి తరుణ్, పవన్, సుశీలమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కోడిపందాలు,పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలుచేశారు.కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నందా ఫుడ్స్ ఎంప్లాయిస్ కు టోపీ పెట్టిన యాజమాన్యం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ పేరు కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి నెల నెల వారి జీతాలను కట్ చేసి ఈపిఎఫ్ కడుతున్నామని నమ్మబలికింది. ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎంప్లాయిస్ ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఎందుకు రావడం లేదు అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు. ఈరోజు నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్,ఐఎన్టీయుసి నాయకులు నాగరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, బాలకృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# భూసంబంధితవివాదాలకుశాశ్వతపరిష్కారంగా భూ భారతి చట్టం...

జిల్లాకలెక్టర్,బి.యం.సంతోష్.ప్రజా గొంతుక ప్రతినిధి/జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లా,వడ్డేపల్లిమండలంలోని ఒఫంక్షన్,హాల్,నందు భూ భారతిచట్టం–2025 అవగాహన సదస్సులో జిల్లాకలెక్టర్,బిఎం.సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొనిరైతులకుభూభారతి చట్టంపైఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టంలోఎదురైనసమస్యలనుపరిష్కరించేందుకుభూభారతిచట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాంటి భూదార్ కార్డు ఇవ్వనుందని, దీనివల్ల భూములకుసంబంధించిన అన్ని రికార్డులు సులభంగాపొందగలుగుతారనిఆయనతెలిపారుభూ భారతిచట్టంద్వారా అసైన్డ్,భూములరెగ్యులరైజేషన్,సాదాబైనామాల సమస్యలు,సరిహద్దు వివాదాలు,మ్యూటేషన్, రిజిస్ట్రేషన్,వంటిఅంశాలకుత్వరితగతినపరిష్కారంలభిస్తుందనికలెక్టర్,సంతోష్అన్నారు.రైతుల సర్వేసమస్యలను పరిష్కరించేందుకు లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించనుందని, దీనిద్వారా భూములకు సంబంధించినవివాదాలనుసర్వేచేసి,మ్యాపులతోపట్టాపాస్,పుస్తకంలో చేర్చుకోవడానికిఅవకాశముందనికలెక్టర్,తెలిపారు. రిజిస్ట్రేషన్,గిఫ్ట్ డీడ్,పార్టిషన్,మ్యుటేషన్,ల్యాండ్ ఎక్స్ఛేంజ్, వారసత్వం వంటి చిన్న సమస్యలు తహసీల్దార్ స్థాయిలోపూర్తవుతాయని కలెక్టర్ తెలిపారు. ఓ.ఆర్.సి,ఇనామ్,అసైన్మెంట్,సీలింగ్,ల్యాండ్,లోక్ అదాలత్ తదితర భూ సమస్యలు ఆర్డీఓ స్థాయిలోపరిష్కరించబడతాయనికలెక్టర్,తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటేసివిల్,కోర్టుకుమాత్రమవెళ్లాల్సి ఉండేదని, నేడుఆఅవసరంలేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. భూభారతి చట్టంద్వారాతహసీల్దార్ఆర్డీఓ,కలెక్టర్,స్థాయిలలోఅప్పీల్,చేసేఅవకాశం అందుబాటులో ఉందనీకలెక్టర్,తెలిపారుప్రస్తుతంరాష్ట్రప్రభుత్వంభూములరికార్డులనుసక్రమంగానిర్వహించడానికి, వివాదాలను తగ్గించేందుకు,ప్రతిగ్రామానికి గ్రామ పరిపాలన అధికారులనునియమించనుందనికలెక్టర్,తెలిపారు.రైతులు తమభూ సమస్యలపరిష్కారానికి దరఖాస్తుచేసుకోవచ్చునినిర్దేశిత సమయంలో ప్రజలకుసేవలుఅందించేందుకుచట్టంలోఅధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందనికలెక్టర్,తెలిపారు. రెవెన్యూసదస్సులునిర్వహించిరైతులదరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.రైతులుభూ భారతి చట్టం ద్వారా లభించే అవకాశాలను పూర్తిగాఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం పలువురు రైతులు అడిగిన సందేహాలను, అనుమానాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ,కార్యక్రమంలోఅదనపుకలెక్టర్,లక్ష్మీనారాయణ,తహసిల్దార్,వీరభద్రప్ప, గ్రంథాలయ సంస్థ చైర్మన్,నీలి.శ్రీనువాసులు,అలంపూర్ మార్కెట్ యార్డుచైర్మన్,ఉప్పరి.దొడప్ప,వడ్డేపల్లి,మార్కెట్ యార్డువైస్,చైర్మన్,కుమార్,మున్సిపల్,కమిషనర్,రాజప్ప,వివిధశాఖల అధికారులు, రైతులు తదితరులుపాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తప్పు

రజిథోత్సవ సభలో పార్టీ సిద్ధాంతాలు ఎక్కడున్నాయి... అమరవీరుల జ్ఞాపకాలు ఎక్కడున్నాయి... టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

నిన్న జరిగినటువంటి వరంగల్ సభలో అక్కడికి వచ్చినటువంటి ప్రజలకు గాని ,వారి తోటి రాజకీయ నాయకులకు కానీ ,పోలీసు యంత్రాంగాన్ని గాని ,ఏమాత్రం గౌరవ మర్యాదలు ఇవ్వకుండా సభను నడిపిన తీరు చూస్తుంటే కెసిఆర్ గారు ఇంకా మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడని పిచ్చి బ్రహ్మలో ఉన్నట్టుగా భావిస్తూ ఒంటెద్దు పోకడకు వెళ్ళినట్టుగా అనిపిస్తుంది. నిన్న కెసిఆర్ గారు వరంగల్ లో సభను నిర్వహించినటువంటి తీరు చూస్తుంటే వారి పార్టీ రజితోత్సవ సభల ఏమాత్రం కనిపించలేదు అది కేవలం ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని విమర్శించే సభలా ఉంది . అంతేకాదు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళల గురించి ఏనాడు ఆలోచించలేదు కానీ కెసిఆర్ చివరికి తన క్యాబినెట్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమైనటువంటి కేసీఆర్ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయాన్ని కల్పిస్తే

# ప్రజల సమయాలపై ప్రజావాణిలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు అద్దం పట్టేలా ప్రతి నిత్యం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు,అవసరాలను తెలుసుకొని, తక్షణమే వాటిని నివృత్తి చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,ప్రజలు జగదీశ్వర్ గౌడ్ ను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి జోనల్ కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో సంబధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తానని, తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి..


శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :




కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్సుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.నల్లగండ్ల గ్రామ శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి, నూతన కమిటీ సభ్యులను వి.జగదీశ్వర్ గౌడ్ సన్మానించారు. నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం గ్రామస్థులకు భక్తి,శ్రద్ధా కేంద్రంగా ఉందని, ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు జగదీశ్వర్ గౌడ్.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ,ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని,భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు: చైర్మన్: పురం విజేందర్ రెడ్డి, డైరెక్టర్స్: శోభ,పి.లక్ష్మీ నారాయణ,ఎం శ్రీనివాస్,డి.దయానంద,పి.రమేష్ యాదవ్,టి.శివ కుమార్ గౌడ్.ప్రధాన అర్చకులు:సాంగమేశ్వర్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు,అలాగే,భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి జరగాలని,నీటి సదుపాయాలు,ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు.భక్తుల విశ్వాసానికి అర్థమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్,దయాకర్ యాదవ్,వెంకట్ రెడ్డి,పి.శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్, యాదగిరి, మల్లేష్, కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింహా రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# జలమండలి కార్యాలయంలో అధికారులతో జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :



తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,లింగంపల్లి,హాఫీజ్ పెట్ మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ప్రజా గొంతుక
మంగళవారం 29 ఏప్రిల్ 2025

# జనానికి డబ్బులు ఇచ్చి సభకు తీసుకెళ్లారు


మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు
కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం నుంచి జనాలను డబ్బులు,మద్యంకు మభ్యపెట్టి వరంగల్ బిఆర్ఎస్ సభకు తీసుకెళ్లారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విలన్ అంటావా అని హెచ్చరించారు.వరంగల్ సభ ఫెయిల్ అయ్యిందని తెలిపారు.రెండుసార్లు ప్రజలు అధికారమిస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు.కెసిఆర్ వరంగల్ సభలో కేటీఆర్ ను రాజకీయ వారసునిగా ప్రకటించే సభగా మార్చారని అన్నారు.రాష్ట్రాన్ని దోచుకున్న డబ్బుతో మద్యం తాపీ మధ్యలో నుండి తిరిగి వచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్ ఆంజనేయులుముదిరాజ్ అన్నారు.

# భారత్ దెబ్బకు పాక్‌లో పెరిగిన ధరలు.. కిలో బియ్యం రూ.340, చికెన్ రూ.800

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే పాకిస్తాన్‌లో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. కిలో బియ్యం ఏకంగా రూ.340కి చేరాయి. అదే సమయంలో కిలో చికెన్ రూ.800 పలుకుతోంది. పాక్‌తో వాణిజ్యం పూర్తిగా తెగదెంపులు చేసుకున్న భారత్.. సరిహద్దుల్లో అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేసింది. దీంతో పాక్ ఆర్థిక వ్యవస్థకు భారీ దెబ్బ తగిలింది.ఇప్పటికే తీవ్ర ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్‌కు ఇప్పుడు మరో తలనొప్పి వచ్చి పడింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్‌పై ఇప్పటికే తీవ్ర ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా పాక్‌తో వాణిజ్య సంబంధాలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ క్రమంలోనే అట్టారీ సరిహద్దును భారత్ మూసివేసింది. దీంతో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం నిలిచిపోయింది. దీంతో ఇప్పటికే తీవ్రంగా కుదేలైన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై ఇది మరింత తీవ్ర ప్రభావం చూపనుంది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో పాక్‌లో ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకింది. భారీగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పాక్ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రస్తుతం పాక్‌లో ఆహార ధరలు భారీగా పెరిగాయి.పాకిస్తాన్‌లో ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు

కిలో చికెన్: రూ. 798.89 పాకిస్తాన్ రూపాయలు
కిలో బియ్యం: రూ. 339.56 పాకిస్తాన్ రూపాయలు
డజను గుడ్లు: రూ. 332 పాకిస్తాన్ రూపాయలు
లీటర్ పాలు: రూ. 224 పాకిస్తాన్ రూపాయలు
అరకిలో బ్రెడ్: రూ. 161.28 పాకిస్తాన్ రూపాయలు
కిలో టమాట: రూ. 150 పాకిస్తాన్ రూపాయలు

కిలో బంగాళాదుంప: రూ. 105 పాకిస్తాన్ రూపాయలు..మరోవైపు.. ఇప్పటికే భారత్ నుంచి ఎగుమతులు నిలిచిపోవడంతో.. అక్కడ తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లు పాక్ ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేశారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాకిస్తాన్‌కు ఔషధాల ముడి పదార్థాల సుమారు 30 శాతం నుంచి 40 శాతం దిగుమతి అవుతుండగా.రెండు దేశాల మధ్య వాణిజ్యం ఆగిపోవడంతో అక్కడ ఔషధాల కొరత తీవ్రంగా ఉండనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే పాకిస్తాన్ ప్రభుత్వం అత్యవసర చర్యలు.భారత్-పాక్ వాణిజ్య విలువగత ఆర్థిక సంవత్సరంలో భారత్-పాక్ ద్వైపాక్షిక వాణిజ్యం విలువ రూ. 3838.53 కోట్లుగా నమోదైంది. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు అట్టారీ-వాఘా సరిహద్దు కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు ఆ మార్గం పూర్తిగా మూసివేయడంతో పాకిస్తాన్‌కు తక్షణ నష్టమే కాదు, దీర్ఘకాలికంగా ఆర్థికంగా మరింత దిగజారే ప్రమాదం తలెత్తింది.ప్రపంచ బ్యాంక్ వెలువరించిన తాజా నివేదిక ప్రకారం.. పాకిస్తాన్‌లో కోటి మందికి పైగా ఆకలితో విలవిలలాడే పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వర్షాభావం, పంట దిగుబడులు తగ్గడం వంటి కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ఆహార కొరత వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీంతోపాటు 2 శాతం జనాభా వృద్ధి రేటుతో 19 లక్షల మందికి పైగా మిగతా సంవత్సరంలో తీవ్ర పేదరికంలోకి జారుకునే అవకాశాలు ఉన్నాయని ఆ నివేదికలో పేర్కొంది.పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితిప్రస్తుతం పాకిస్తాన్ వృద్ధి రేటు 2.7 శాతంగా ఉంటుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక విధానాలు, భారీ బడ్జెట్ లోటు, పెరిగిన రుణ భారం దాయాది దేశ ఆర్థిక వ్యవస్థను మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉందని నివేదిక స్పష్టం చేసింది.

# అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని కూల్చడం అన్యాయం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
విలేకరుల సమావేశంలో బాధితుడు రుద్రంగి సత్యనారాయణ ఆవేదన
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 28)సూర్యాపేట:



సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో 2014 సంవత్సరంలో తాను పుండరీకం ద్వారా డాక్యుమెంట్ నెంబర్ 30.2 చదరపు గజాలను గుండా వెంకన్నకు విక్రయించినట్లు పట్టణానికి చెందిన అనంతుల మల్లీశ్వరి విలేకరుల సమావేశంలో సోమవారం తెలిపారు. ఇదే ఇంటి స్థలాన్ని డాక్యుమెంట్ నెంబర్ 1 2 6 9 8,2017 వ సంవత్సరంలో గుండా వెంకన్న, రుద్రంగి కిరణ్ కుమార్ తండ్రి సత్యనారాయణకు విక్రయించినట్లు చెప్పారు. గుండా వెంకన్న, అనంతుల మల్లేశ్వరి నుంచి ఇంటి స్థలాన్ని కొలుగోలు చేసే సమయంలో విద్యానగర్ కు చెందిన ఆంగోతు భావ్ సింగ్ సాక్షిగా డాక్యుమెంట్ పై సంతకం చేశాడని. కానీ ఇటీవల అదే స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా భావ్ సింగ్ ఫిర్యాదు మేరకు రోడ్డు వైపు నిర్మాణం చేస్తున్నారని ఉద్దేశంతో మున్సిపాలిటీ అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారని బాధితుడు రుద్రంగి సత్యనారాయణ వాపోయారు. మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం 50 ఫీట్ల రోడ్ ఉండగా 40 ఫీట్ల రోడ్డు వైపున కడుతున్నారనే అక్రమంగా కూల్చివేశారని తమకు న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండా వెంకన్న, రుద్రంగి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ విజయవంతం చేసిన అందరికీధన్యవాదాలు....

## బచ్చన్నపేట మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు బి ఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వరంలో ఏర్పాటుచేసిన రజతోత్సవ సభ కు తరలివచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, విజయవంతం చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ శాఖ అధ్యక్షులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఇదే జోరుతో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీ ఎదుర్కొని, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్

-వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ మాట్లాడుతూ....తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ...తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ...తెలంగాణను సాధించిన పార్టీ%శా%పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ%శా%ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో,తెలంగాణే జెండాగా%-%తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్.అధికార కాంగ్రెస్ పార్టీ అధికార యంత్రాంగం సభ దగ్గరకు రానీయకుండా చాలా వరకు బిఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన అడ్డంకులను ఎదుర్కొని సక్సెస్ కు పునాది వేశారు.వరంగల్ తూర్పు నుండి భారీ ఎత్తున కార్యకర్తలను తరలించిన తెలంగాణ వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,ప్రజలకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్ చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు.

# మేడే గోడ పత్రికలువిడుదల

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :




గచ్చిబౌలి చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ మేడే గోడ పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 1న 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే పోరాట స్ఫూర్తితో ఆనాడు చికాగో నగరంలో1889 మే1 జరిగినటువంటి కార్మిక వర్గ పోరాటంలో ఎనిమిది గంటల పని దినం ఉండాలని వీరోచిత పోరాటంలో ఎంతో మంది ప్రాణ తర్పణం చేశారు ఆ ప్రాణ తర్పంలో వచ్చిన జెండానే ఎర్రజెండా కావున ప్రపంచం మొత్తం మే 1న కార్మికుల పండుగ జరుపుకుంటున్నారు మన దేశంలో కార్మిక వర్గం కూడా మేడే ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బాలు సాంబ వీరేష్ సంతోష్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# అన్ని చెరువులను సుందరీకరిస్తున్నాము :

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 28 (ప్రజాగొంతుక) :



హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువును %చీవఞబం ౦వశ్రీవఞ్ మీుశ్రీశ్రీం% కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పెద్దకుడి చెరువు,కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది” అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

రైతులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి ( ఉప్పరగొని లింగస్వామి ) మునుగోడు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయని ఎమ్మార్వో. మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ధాన్యం ఆరబోయడానికి సిసి ( కాంక్రీట్ పనులను) పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి. చౌటుప్పల్ తాసిల్దార్ హరికృష్ణ. ఆర్ ఐ మార్కెట్ కమిటీ సభ్యులు పబ్బు శ్రీకాంత్ గౌడ్. సప్పిడి సంజీవరెడ్డి. ఎండి గౌస్ ఖాన్. ఎంఏఓ నాగరాజు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వైన్ రెడ్డి రాజు. పబ్బు రాజు గౌడ్. బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్. కాసర్ల శ్రీనివాస్ రెడ్డి. చింతల సాయిలు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.